# ఇంటర్‌తో ప్రభుత్వ ఉద్యోగాలు

## ఇంటర్ పూర్తి కాగానే బ్యాంక్ ఉద్యోగాలు

ఇంటర్మీడియెట్ ఎంపీసీ పూర్తి చేసిన విద్యార్థులకు బ్యాంకింగ్ రంగం పలు అవకాశాలను అందిస్తోంది. వాటిలో క్లరికల్ ఉద్యోగాలు, ఆఫీస్ అసిస్టెంట్లు, అకౌంటెట్లు, క్యాషియర్ ఉద్యోగాలు ముఖ్యమైనవి. అర్హులైన అభ్యర్థులకు మొదట రాత పరీక్ష నిర్వహిస్తారు. దానిలో చూపిన ప్రతిభ ఆధారంగా ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

## ఎంపీసీతో డిఫెన్స్

ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ఇంటర్ ఎంపీసీ అర్హతతో 'ఎయిర్‌మన్' కేడర్‌లో ఉద్యోగావకాశాలు కల్పిస్తోంది. ఎయిర్‌మన్ (టెక్నికల్): ఇది గ్రూప్-ఎక్స్ ట్రేడ్‌కు సంబంధించింది. వయసు 17 నుంచి 22 ఏళ్ల మధ్య ఉండాలి. శారీరక ప్రమాణాల్లో భాగంగా ఎత్తు కనీసం 152.5 సెం.మీ. ఉండాలి. ఎంపికలో భాగంగా మొదట అఖిల భారత స్థాయిలో రాత పరీక్ష నిర్వహిస్తారు. తర్వాత ఫిజికల్ ఫిట్‌నెస్ పరీక్ష, ఇంటర్వ్యూలు ఉంటాయి.

వెబ్‌సైట్: www.indianairforce.nic.in,

స్పెషల్ క్లాస్ రైల్వే అప్రెంటీస్ ఎగ్జామ్ (ఎస్‌సీఆర్‌ఏ): ఇండియన్ రైల్వేలో మెకానికల్ డిపార్ట్‌మెంట్‌లో స్పెషల్ క్లాస్ రైల్వే అప్రెంటీస్‌లను నియమించుకునేందుకు యూపీఎస్సీ ఈ పరీక్షను నిర్వహిస్తోంది.

**వయసు:** 17 నుంచి 21 ఏళ్ల మధ్య ఉండాలి.

**విద్యార్హత:** ఇంటర్‌లో మ్యాథ్స్ ఒక సబ్జెక్టుగా కలిగి ఉండి.. ఫస్ట్ లేదా సెకండ్ క్లాస్‌లో పాసైనవారు అర్హులు.

## సివిల్స్

ఇంటర్ ఎంపీసీ తర్వాత ఇంజనీరింగ్, లేదా బీఎస్సీ (డిగ్రీ) పూర్తి కాగానే సివిల్ సర్వీసెస్ పరీక్షకు హాజరు కావచ్చు. కొన్ని ఇంజనీరింగ్ కోర్ సబ్జెక్టులు ఆప్షన్లుగా కూడా ఉన్నాయి. దాంతోపాటు మ్యాథ్స్‌పై పట్టు ఉన్న అభ్యర్థులు దాన్ని కూడా ఆప్షన్‌గా తీసుకొని విజయం సాధిస్తున్నారు. బీఎస్సీ పాస్ కాగానే సివిల్స్‌పై దృష్టి సారించి సర్వీస్ సాధించినవాళ్లు ఎంతోమంది ఉన్నారు. సివిల్స్ ప్రతి ఏటా డిసెంబర్‌లో నోటిఫికేషన్ విడుదలవుతుంది. ప్రిలిమ్స్ మేలో, మెయిన్స్ అక్టోబర్-నవంబర్ లలో నిర్వహిస్తారు. సివిల్స్‌లో విజయం సాధించడం ద్వారా ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపీఎస్‌తోపాటు

పలు సెంట్రల్ సర్వీసుల్లో ఛాలెంజింగ్ ఉద్యోగాలు లభిస్తాయి.

వెబ్‌సైట్: www.upsc.gov.in

## ఐఈఎస్

ఇంజనీరింగ్ అభ్యర్థులు ప్రతిఏటా ఇంజనీరింగ్ సర్వీసెస్ ఎగ్జామ్ ద్వారా ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగాలు కైవసం చేసుకోవచ్చు. ఐఈఎస్ నోటిఫికేషన్ జనవరి మొదటివారంలో విడుదలవుతుంది. పరీక్ష జూన్‌లో ఉంటుంది.

**వెబ్‌సైట్:** www.upsc.gov.in

## ఐఎఫ్ఎస్

ఇంజనీరింగ్ పూర్తి చేసిన వాళ్లతోపాటు బీఎస్సీ సైన్స్ అభ్యర్థులు కూడా ఇండియన్ ఫారెస్ట్ సర్వీసెస్ పరీక్ష రాసేందుకు అర్హులు. ఈ పరీక్షను యూపీఎస్సీ ప్రతిఏటా నిర్వహిస్తోంది. నోటిఫికేషన్ ఫిబ్రవరి రెండో వారంలో విడుదలవుతుంది. పరీక్ష జూలై మొదటి వారంలో నిర్వహిస్తారు. రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా ఐఎఫ్ఎస్‌కు ఎంపికలు పూర్తి చేస్తారు.

**వెబ్‌సైట్:** www.upsc.gov.in

## సీడీఎస్

యూపీఎస్సీ ప్రతిఏటా రెండుసార్లు కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ పరీక్ష నిర్వహిస్తోంది. దీనికి ఇంజనీరింగ్ అభ్యర్థులు హాజరు కావచ్చు. అదేవిధంగా సెంట్రల్ పోలీస్ ఫోర్సెస్ (అసిస్టెంట్ కామాండెంట్స్)లో కూడా చేరిపోవచ్చు.

**వెబ్‌సైట్:** www.upsc.gov.in

## ఏపీపీఎస్సీ గ్రూప్స్

మన రాష్ట్రంలో ఇంజనీరింగ్, బీఎస్సీ అభ్యర్థులు పోటీ పడే జాబ్స్ ఏపీపీఎస్సీ గ్రూప్స్. **గ్రూప్-1...** డిప్యూటీ కలెక్టర్, డీఎస్పీ, సీటీవో, ఆర్‌టీవోతోపాటు మరికొన్ని స్టేట్ సర్వీసు పోస్టులకు గ్రూప్-1 ద్వారా నియామకాలు జరుపుతారు. ఇంజనీరింగ్‌లేదా బీఎస్సీ అభ్యర్థులు వీటిని సొంతం చేసుకోవచ్చు. ఇంజనీరింగ్, లేదా డిగ్రీ పూర్తి చేసినవారు డిప్యూటీ తహసిల్దార్, సబ్ రిజిస్ట్రార్, మున్సిపల్ కమిషనర్, ఎక్సైజ్ ఎస్ఐ వంటి గ్రూప్-2 పోస్టులను సాధించవచ్చు.

**వెబ్‌సైట్:** www.apspsc.gov.in

## ఏఈఈ

ఆర్ అండ్ బీ, ఇరిగేషన్ ఇతర విభాగాల్లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ పోస్టులను ఇంజనీరింగ్ అభ్యర్థులు కైవసం చేసుకోవచ్చు.

**వెబ్‌సైట్:** www.apspsc.gov.in

## ఏపీ స్టేట్ కార్పొరేషన్స్

అసిస్టెంట్ ఇంజనీరింగ్ జాబ్స్ ఇన్ ఏపీ జెన్‌కో, ఏపీట్రాన్స్‌కో, ఏపీసీపీడీసీఎల్, ఏపీఈపీడీసీఎల్, ఏపీఎస్ఆర్టీసీ, ఎండబ్ల్యూఎస్ఎస్ బోర్డుల్లో అసిస్టెంట్ ఇంజనీర్స్ జాబ్స్ లభిస్తాయి.

## రైల్వేజాబ్స్

ఐఆర్‌టీఎస్, ఐఆర్ఏఎస్, ఐఆర్‌పీఎస్, ఆర్‌డీఎఫ్, ఐఆర్ఎస్ఈ, ఐఆర్ఎస్ఈఈ, ఐఆర్ఎస్ఎంఈ, ఐఆర్ఎస్ఎస్ఈ, ఐఆర్ఎస్ఎస్ వంటి యూపీఎస్సీ గ్రూప్ ఏ అండ్ గ్రూప్ బీ జాబ్స్; రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డుల ద్వారా సెక్షన్ ఇంజనీర్స్ ఉద్యోగాలు; ఇంజనీరింగ్ విద్యార్థులు సాధించవచ్చు. డిగ్రీ అభ్యర్థులు కూడా రైల్వే జాబ్స్ నోటిఫికేషన్‌లను ఫాలో అవడం ద్వారా భారత రైల్వేలో మంచి ఉద్యోగావకాశాలు పొందొచ్చు.

## డిఫెన్స్

ఇండియన్ ఎయిర్‌ఫోర్స్, ఇండియన్ నావీ, ఇండియన్ ఆర్మీలో... షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్లు; ఎలక్ట్రికల్, ఏరోనాటికల్ విభాగాల్లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు; ఇస్రో, డీఆర్‌డీవో, ఎన్ఆర్ఎస్ఏ, ఎన్ ఎఫ్‌సీ, డీఆర్‌డీఎల్ వంటి రక్షణ రంగ సంస్థల్లోనూ ఇంజనీర్లకు పలు ఉద్యోగాలు లభిస్తాయి.

## బ్యాంక్ జాబ్స్

బ్యాంకింగ్ రంగంలో డిగ్రీ అభ్యర్థులతోపాటు ఇంజనీర్లకు ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల్లో విస్తృత అవ కాశాలు లభిస్తాయి. ప్రొబేషనరీ ఆఫీసర్లు, మేనేజర్ (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సిస్టమ్) ఉద్యోగాలు లభి స్తాయి.

## జాబ్స్ ఇన్ పీఎస్‌యూ

ఏయిర్ ఇండియా, భారత్ డైనమిక్స్ లిమిటెడ్, బీఈఎంఎల్, బీఈఎల్, బీహెచ్‌ఈఎల్, బీపీసీఎల్, ఈసీఐఎల్, ఈఐఎల్, ఎఫ్‌సీఐ, గెయిల్, హెచ్‌ఏఎల్, ఎన్‌హెచ్‌పీసీ, ఓఎన్‌జీసీ, సెయిల్, పవర్‌గ్రిడ్ వంటి ప్రభుత్వ రంగ సంస్థల్లో ఇంజనీరింగ్ విద్యార్థులకు జాబ్స్ లభిస్తున్నాయి.

## పోలీస్

బీఎస్సీ డిగ్రీ, ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులు మన రాష్ట్ర పోలీసు ఉద్యోగాలను కైవసం చేసుకోచ్చు. ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలు లభిస్తాయి.

**వెబ్‌సైట్:** www.apstatepolice.org

SAKSHI